క్లుప్తంగా

సద్వినియోగం చేసుకోవాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ

సిరిసిల్ల/సిరిసిల్లకల్చరల్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లను యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ పేర్కొన్నారు. ఏటీసీ సెంటర్‌లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించి మాట్లాడారు. ఐటీఐ కోర్సుల్లో మూడో విడత ప్రవేశాలకు ఈ నెల 28వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఫిట్టర్, మోటార్ మెకానిక్, డీజిల్ మెకానిక్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులతో పాటు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లో సీఎన్‌సి మెషినింగ్ టెక్నీషియన్, ఇంజనీరింగ్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికిల్స్, వర్చువల్ అనాలిసిస్ అండ్ డిజైనర్ తదితర కోర్సుల్లో ఆసక్తి గల పదో తరగతి పూర్తయిన విద్యార్థులు విద్యార్హతల పత్రాలు, కులం, ఆదాయం నివాస ధ్రువీకరణ తదితర పత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.https://iti.telangana.gov.in వెబ్ సైట్‌లో సర్టిఫికెట్‌లు అప్‌లోడ్ చేయాలన్నారు. హార్డ్ కాపీల సెట్‌తో ఐటీఐ కళాశాలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట లోపు హాజరు కావాలన్నారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి నీల రాఘవేందర్, ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కవిత పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించాలి

సిరిసిల్ల: జిల్లాలో సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటును ప్రోత్సహించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ కోరారు. కలెక్టరేట్‌లో బుధవారం పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపై అధికారులతో సమీక్షించారు. జిల్లాలో 5,000 కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో పథకంపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. సౌరవిద్యుత్‌తో కలిగే ప్రయోజనాలను తెలపాలని, ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని సూచించారు. జెడ్పీ సీఈవో వినోద్‌కుమార్, డీపీవో షరీఫొద్దీన్, పీఆర్ ఈఈ సుదర్శన్‌రెడ్డి అడిషనల్ డీఆర్‌డీవో శ్రీనివాస్, ఎల్‌డీఎం మల్లికార్జున్, రెడ్ కో డీఎం మునీందర్‌రెడ్డి, పీడీవో లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఈవో ఆకస్మిక తనిఖీలు



తనిఖీ చేస్తున్న ఈవో రాధాబాయి

వేములవాడ: రాజన్న ఆలయ అనుబంధ ఆలయాలను ఈవో రాధాబాయి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బద్దిపోచమ్మ, భీమేశ్వర, మ హాలక్ష్మి ఆలయాలను దర్శించి, ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ఆలయాల నిర్వహణపై సమీక్షించారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని, మర్యాదపూర్వకంగా వారికి సేవలందించాల్సిన బా ధ్య త సిబ్బందిపై ఉందని సూచించారు. ఈవో వెంట పర్యవేక్షకులు రాజు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ



సైకిళ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లి హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు మోదీ కానుకగా కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ అందిసైకిళ్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మాట్లాడారు. విద్యార్థులు సకాలంలో పాఠశాలకు చేరుకునేందుకు సైకిళ్ల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఎంఈవో కృష్ణహరి, హెచ్‌ఎం మురళి, నాయకులు తిరుపతిరెడ్డి, దాసరి గణేశ్, నంది నరేశ్, బుగ్గారెడ్డి, శ్రీశైలం, లక్ష్మణ్, కిరణ్‌నాయక్, రంజిత్, దాసరి పూర్ణిమ, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

వేములవాడఅర్బన్: వేములవాడ తహసీల్దార్ కార్యాలయంలోని అధికారులు సమయపాలన పాటించడం లేదని స్థానిక పట్టణ, మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు సమయపాలన పాటించి కార్యాలయం సమయానికి తీసి స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండాలని వారు కోరుతున్నారు.

న్యాయవాదుల విధులు బహిష్కరణ

వేములవాడ : ఆసిఫాబాద్‌లో న్యాయవాది నరహరిపై దాడిచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండ రవి అన్నారు. బుధవారం వేములవాడ కోర్టు విధులను న్యాయవాదులు బహిష్కరించి కోర్టుముందు నిరసన తెలిపారు.

బాబోయ్ కుక్కలు

- పట్టణంలో వెంబడిస్తూ దాడులకు దిగుతున్న వైనం
- రక్షణ కల్పించాలని విజ్ఞప్తి
- పట్టించుకోని అధికారులు

5 నెలల్లో గాయపడిన వారు

ఏప్రిల్‌లో	78
మే	59
జూన్	53
జూలై	104
ఆగస్టు	48



వేములవాడలో గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు

వేములవాడ: వేములవాడ పట్టణంలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ దాడులు చేస్తున్నాయి. దీంతో జనాలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు బయట తిరిగే పరిస్థితి లేదని స్థానికులు వాపోతున్నారు. రోడ్లపై గుంపులు గుంపులుగా సంచరిస్తుండటంతో పాఠశాలలకు వెళ్లేందుకు విద్యార్థులు భయపడుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. శునకాలను పట్టుకొని బయటి ప్రాంతాలకు తరలించి తమకు రక్షణ కల్పించాలని వారు కోరుతున్నారు.

వీధుల్లో సంచరిస్తూ

పట్టణంలో ఏవీధిలో చూసినా శునకాలు గుంపులుగా సంచరిస్తున్నాయి. ఏదైనా పనినిమిత్తం బయటకు వెళ్లాలంటే ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వాహనదారులను వెంబడిస్తూ దాడులకు దిగుతున్న సంఘటనలున్నాయి.వెంటనే అధికారులు కుక్కలబెడద నుంచి రక్షణ కల్పించాలని వేడుకుంటున్నారు.

దాడులు చేస్తున్నాయి



పట్టణంలో ఎటుచూసినా కుక్కలబెడద కనిపిస్తోంది. ఏదైనా పనినిమిత్తం బయటకు వెళ్లాలంటే వెంబడించి దాడులు చేస్తున్నాయి. చాలామంది కుక్కలదాడిలో గాయపడుతున్నారు. అధికారులు వాటిని పట్టుకొని వేరే చోటుకు తరలించాలి.

– దుర్గం పర్శరాం, వేములవాడ

చర్యలు తీసుకుంటాం



ఇటీవల కుక్కలగుంపులు పెరిగినట్లు స్థానికులు తమ దృష్టికి తీసుకొచ్చారు. గతంలోనూ కుక్కలు పట్టి దూర ప్రాంతాలకు తరలించాం. ఉన్నతాధికారులతో చర్చించి మళ్లీ తరలించేందుకు నిర్ణయం తీసుకుంటాం. కుక్కలతో సిబ్బంది సైతం భయపడుతున్నారు.

– అన్వేష్, మున్సిపల్ కమిషనర్

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



వేములవాడ అర్బన్ : మాట్లాడుతున్న జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీరాజం



గంభీరావుపేట : అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

వేములవాడఅర్బన్: విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీరాజం అన్నారు. వేములవాడ మండలం రుద్రవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో నశాముక్తి భారత్ అభియాన్, మిషన్ పరివర్తనలో భాగంగా బుధవారం విద్యార్థులతో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. సమాజంలో డ్రగ్స్, ఆల్కహాల్ అత్యంత ప్రమాదాలకు దారితీస్తున్నాయని, విద్యార్థులువాటికి దూరంగా ఉండాలన్నారు. జిల్లా మహిళా సాధికారిక కేంద్రం కోఆర్డినేటర్ రోజా, హెచ్‌ఎం మాధవీలత, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ..

అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నార్కోటిక్స్ డిపార్ట్‌మెంట్, కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ శంకర్, ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ మాట్లాడారు. వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, యాంటీ డ్రగ్స్ కమిటీ కో ఆర్డినేటర్ కరుణ, ఎక్సైజ్ ఎస్సై రవి, అధ్యాపకులు తదితరులున్నారు.

గంభీరావుపేట: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ, ఎస్సై రమకాంత్ అన్నారు. కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నశముక్తి భారత అభియాన్, మిషన్ పరివర్తనలో భాగంగా బుధవారం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ధర్మరి, ఆదివిష్ణు, భిక్షమయ్య, మనోహర్, సుచరణ్, శ్రీనివాస్, జగన్నాథం, మహేశ్, శైలజ, భార్గవి, విద్యార్థులు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి ప్రభుత్వ పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. రూరల్ ఎస్సై అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన ఉండాలన్నారు. మండల విద్యాధికారి కిషన్, ప్రధానోపాధ్యాయుడు సదానందం, ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ బాపురెడ్డి, కానిస్టేబుల్ రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోనరావుపేట: విద్యార్థులు డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై కే. ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్ లో, పోలీసులు కమ్యూనిటీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌హెచ్‌వో ప్రశాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు సమాజంలో మత్తు పదార్థాల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ శివకుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: విద్యార్థులకు మత్తుకు వ్యతిరేకంగా పోరాడాలని, గ్రామీణులకు మత్తుపదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని ఎస్సై రాహుల్‌రెడ్డి కోరారు. ఎల్లారెడ్డిపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో అవగాహన కల్పించారు.

చందుర్తి: డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఎస్సై జిల్లెల రమేశ్ అన్నారు. మర్రిగడ్డ జెడ్పీ ఉన్నత పాఠశాలలో నషా ముక్త్ భారత అభియాన్ కార్యక్రమంపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మాదకద్రవ్యాల వాడకాన్ని అరికట్టాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వంశీధర్ అన్నారు.మండలంలోని ఇందిరమ్మకాలనీ సమీపంలో గల రవాణా శాఖ వెహికల్ చెకింగ్ గ్రౌండ్లో వాహనదారులతో మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఎంవీఐ ప్రమీల, కానిస్టేబుల్ సౌమ్య, హోంగార్డు ఎల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ టెండర్ విధానం రద్దు చేయాలి



మాట్లాడుతున్న కాంట్రాక్టర్లు

తంగళ్లపల్లి: గురుకుల పాఠశాలల్లో కార్పొరేట్ టెండర్ విధానాన్ని ప్రవేశపెడుతన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, పాత టెండర్ విధానాన్ని కొనసాగించాలని ఫుడ్ కాంట్రాక్టర్లు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఎదుట ఫుడ్ కాంట్రాక్టర్ నాయకులు కాసర్ల మల్లేశం, గజన్‌లాల్ మాట్లాడారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో 17ను వెంటనే రద్దు చేయాలన్నారు. ఫుడ్ కాంట్రాక్టులో ఏడు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, కార్పొరేట్ విధానంలో మొత్తం కాంట్రాక్టులు ఒక్కరికే దక్కుతాయని దీంతో తమకు అన్యాయం జరుగుతుందన్నారు. కాంట్రాక్టర్లు శంకర్, రాజు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు పేదల ఆత్మగౌరవానికి ప్రతీక

వేములవాడ: ఇందిరమ్మ ఇళ్లు పేదల ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని సుభాష్‌నగర్‌లో ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారుల కడప పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు చీరసారెను బహూకరించారు.

పింఛన్లు పెంచేవరకు పోరాడాలి



ముస్తాబాద్: అన్నిరకాల పింఛన్లు పెంచేవరకు తమ పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి పుట్ట రవి అన్నారు. మండలకేంద్రంలో బుధవారం పింఛన్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు దివ్యాంగులు, బీడీ కార్మికులు, వృద్ధాప్య పింఛన్లు పెంచాలన్నారు. సెప్టెంబర్ 3న హైదరాబాద్‌లో మందకృష్ణ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్‌కు పెద్దఎత్తున తరలిరావాలన్నారు. వీహెచ్‌పీఎస్ జిల్లా కన్వీనర్ శోభరాణి, దేవరాములు, లక్ష్మణ్, తదితరులున్నారు.

వీవోఏలకు శిక్షణ

ఇల్లంతకుంట: ఇందిరా మహిళాశక్తి మిషన్ 2025లో కొత్త సంఘాల ఏర్పాటుకు బుధవారం మండల సమాఖ్య భవనంలో వీవోఏలు, గ్రామసంఘం, పాలకవర్గ సభ్యులకు శిక్షణనిచ్చారు. 60 ఏళ్ల పైబడిన వృద్ధులు, కిశోర బాలికల (15–18) సంఘాలు, వికలాంగుల సంఘాలు ఏర్పాటుకు సభ్యులకు శిక్షణ ఇచ్చారు. ఈ సంఘాలతో ఈనెల 30లోపు సమీప బ్యాంకుల్లో పొదుపు ఖాతాలు ప్రారంభించాలని అధికారులు పేర్కొన్నారు. ఐకేపీ ఏపీఎం లతా మంగేశ్వరి, సీసీ రా మచంద్రారెడ్డి, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

సిరిసిల్ల అర్బన్/ వేములవాడ అర్బన్/బోయినపల్లి: సిరిసిల్ల, వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గోపికా కృష్ణుల వేషధారణలతో ఆకట్టుకున్నారు.

పెళ్లి వేడుకలో కేటీఆర్



వేములవాడ: పట్టణంలో బుధవారం జరిగిన పలు వివాహ వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

భీమన్నగుడి వద్ద పనులు ముమ్మరం



భీమన్న ఆలయం ఎదుట కొనసాగుతున్న పనులు

వేములవాడ: రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా భీమన్న గుడిలో భక్తుల దర్శనాలు కొనసాగించేందుకు ఆలయ అధికారులు చేపట్టిన పనులు ఊపందుకున్నాయి. భీమన్న ఆలయం ఎదుట నటరాజ్ విగ్రహం వద్ద రోడ్డును తవ్వి షెడ్లు నిర్మించేందుకు పనులు ప్రారంభించారు. దీంతో అటుగా వెళ్లే భక్తుల రాకపోకలకు కాస్త అంతరాయం ఏర్పడుతోంది.

రేషన్‌కార్డుల మంజూరుపత్రాలు పంపిణీ

ముస్తాబాద్: మండలంలోని పోతుగల్‌లో లబ్ధిదారులకు రేషన్‌కార్డుల మంజూరుపత్రాలు బుధవారం పంపిణీ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం అర్హులందరికీ రేషన్‌కార్డులు అందిస్తోందని ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, ఎన్ఆర్‌ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, అనమేని రాజు, అంజనేయులు, దీటి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడలో గణాంకశాఖ సర్వే

వేములవాడ: జాతీయ గణాంకశాఖ అధికారి గుర్రం శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ ఉద్యోగులు వేములవాడలో ప్రజల జీవన స్థితిగతులపై సర్వే ప్రారంభించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పట్టణాలు, గ్రామాల్లో ప్రజల ఉపాధి స్థితిగతులపై తొలుత సాధారణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ప్రత్యేక ట్యాబ్ ద్వారా 12 కుటుంబాలను ఎంపిక చేస్తామన్నారు. ఇందులో కుటుంబ యజమాని పేరు, సభ్యుల వివరాలు, విద్యార్హత, వృత్తివిద్య కోర్సులు, స్వయం ఉపాధి తదితర అంశాలు నమోదు చేస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ అన్వేశ్, మేనేజర్ సంపత్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్‌ప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



తంగళ్లపల్లి: మండలంలోని ఇందిరమ్మ కాలనీలో బుధవారం ల్లా రాపిడ్ రెస్పాన్స్ టీం పర్యటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటింటా తిరుగుతూ జ్వరాలు ప్రబలిన వారిని గుర్తించి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో రాపిడ్ రెస్పాన్స్ టీం సభ్యులు రాజు, రాజేందర్, తంగళ్లపల్లి పీహెచ్‌సీ ప్రమీల, సతీశ్, ఏఎన్‌ఎం జ్యోతి, పంచాయతీ కార్యదర్శి అనూష, ఆశావర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నిండుకుండలా అనంతారం ప్రాజెక్టు



ఇల్లంతకుంట: మండలంలోని అనంతారం ప్రాజెక్టు బుధవారం నిండుకుండలా మారింది. నాలుగు రోజులుగా ఇల్లంతకుంటలో వర్షాలు కురుస్తుండటంతో అనంతారం ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి చేరింది. ఈ ప్రాజెక్టు నిండితే బిక్కవాగు ప్రవహిస్తుంది. మరో రోజుల్లో ప్రాజెక్టు మత్తడి దుంకుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఆలయంలో పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

రుద్రంగి: మండలకేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణమాసం 15 రోజులు గడిచిన తర్వాత మొదటి, రెండవ బుధ, శనివారాల్లో భక్తులు పెద్దఎత్తున స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకోవడం, స్వామివారి తీర్థ ప్రసాదాన్ని తీసుకొని ఇంట్లో పండగ చేసుకోవడం ఏటా ఆనవాయితీగా వస్తోంది. బుధవారం ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న షీటీం అధికారులు

ముస్తాబాద్: బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులపై ముస్తాబాద్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో షీటీం అధికారులు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇంటిలో, పాఠశాలల్లో జనసంచారం ప్రదేశాల్లో అసభ్యంగా ప్రవర్తిసే 100 డయల్ చేయాలన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఎవరైన వేధిస్తే భరోసా సెంటర్‌కు ఫోన్ చేయాలన్నారు.బాలికలు, యువతులు, మహిళలకు భరోసా సెంటర్ అండగా ఉంటుందన్నారు. ఎంఈవో రాజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి



పోలీసులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

వీర్నపల్లి: ఎస్సై వేముల లక్ష్మణ్ ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి అనే ఫ్లెక్సీని మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. చాలామంది వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందుతున్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు పోలీసులు మండలకేంద్రంలో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.

ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సాకారం

ఎల్లారెడ్డిపేట: ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదలకు సొంతింటి కల సాకారమవుతుందని స్లాబ్, రెంటల్ లెవల్ వరకు నిర్మాణాలు పూర్తిచేసుకున్న లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమవుతున్నాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండలంలోని నారాయణపూర్‌లో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గడప పెట్టుకోగా, కార్యక్రమానికి నాయకులు హాజరయ్యారు. నాయకులు గౌస్, మహేందర్, పర్శరాములు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రెడ్డిమిత్ర మండలి తరపున నగదు, డిక్షనరీలు ప్రోత్సాహకంగా అందించారు.

• ఏబీవీపీ నూతన కార్యవర్గం



సిరిసిల్లటౌన్: ఏబీవీపీ సిరిసిల్ల నగరశాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈసందర్భంగా విభాగ్ కన్వీనర్ అజయ్ మాట్లాడుతూ, విద్యారంగ సమస్యలు పరిష్కారమే కాకుండా దేశభక్తిని పెంచే మరెన్నో ఉద్యమాలు చేస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థుల సంస్థగా ఏబీవీపీ నిలిచిందన్నారు. అనంతరం నగర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సిరిసిల్ల నూతన నగర కార్యదర్శిగా రుద్రవేణి ధనుష్, జోనల్ ఇన్‌చార్జీలు పసునూరి సాయితేజ, చిన్న మహేశ్, నగర ఉపాధ్యక్షులు కారుణాల శివసిద్దార్థ, మహ్మద్‌సమీర్, నీరేటి శ్రోతన్, రిషికుమార్, నగర సంయుక్త కార్యదర్శి మెరుగు సాయితేజ, సయ్యద్ అసిమ్, గణేశ్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ విశ్వ, నగర కార్యవర్గ సభ్యులు మణితేజ, సిద్దు, పవన్, రోహిత్‌ను ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనగందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

• స్పాట్ అడ్మిషన్లు

తంగళ్లపల్లి: గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ బాలుర, బాలికల గురుకుల పాఠశాలల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ ఆర్సీవో డీఎస్.వెంకన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని అక్కన్నపేట, సిరిసిల్ల, మానాల స్కూళ్లలో 5 నుంచి 9వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కౌన్సెలింగ్ కోసం ఈనెల 18న ఉద యం 10 గంటలకు హుస్నాబాద్‌లో హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు 96405 46859, 9032170654 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

సంక్షిప్త వార్తలు

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి కస్తూర్బా కళాశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి బైపీసీలో 14 సీట్లు ఖాళీగా ఉన్నట్లు కళాశాల స్పెషల్ ఆఫీసర్ పద్మ తెలిపారు. ఇందుదకు గురువారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు సర్టిఫికెట్లతో కళాశాలలో సంప్రదించాలన్నారు.

కూలీ డబ్బులు ఇప్పించండి

గంభీరావుపేట: మూడునెలల నుంచి ఉపాధిహామీ పనులకు సంబంధించిన డబ్బులు రాకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని ముస్తఫానగర్ గ్రామానికి చెందిన ఉపాధిహామీ కూలీలు బుధవారం ఈజీఎస్ ఏపీవో అరుణకు వినతిపత్రం అందించారు. వెంటనే కూలీ డబ్బులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. సకాలంలో కూలీ డబ్బులు అందక ఇక్కట్లు పడుతున్నామన్నారు.

• ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

తంగళ్లపల్లి: మండలంలోని నేరెళ్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ బుధవారం భూమిపూజ చేశారు. ఇక్కడ ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, సత్తు శ్రీనివాస్ రెడ్డి, మునిగెల రాజు, గుగ్గిళ్ల భరత్, కోల శంకర్, ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

• ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

వేములవాడరూరల్: ఇందిరమ్మ ఇల్లు పేదల ఆత్మగౌరవానికి ప్రతీక అని వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు అన్నారు. వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లిలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడి గడపపూజలో పాల్గొన్నారు.

• కూలిన విద్యుత్ స్తంభం

ఇల్లంతకుంట: ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి మంగళవారం రాత్రి మండలకేంద్రంలోని ఒల్లాద్రి కరుణాకర్ రెడ్డి పొలంలోని విద్యుత్‌స్తంభం కూలింది. లైన్‌మెన్ ఎల్లయ్యకు సమాచారం అందించగా విద్యుత్ సరఫరా నిలిపివేసి స్తంభాన్ని తొలగించారు. ఇల్లంతకుంట ఎస్సీకాలనీ, కట్ట కోత మిషన్ వద్ద, తెగిపడిన విద్యుత్ తీగలను సెస్ సిబ్బంది సరిచేశారు.

• మౌలిక వసతుల పరిశీలన

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు బుధవారం వార్డుల్లో మౌలిక వసతులు పరిశీలించారు. మరిన్ని వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వార్డు సందర్శనలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు చెన్ని బాబు, పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

• ఇసుక టిప్పర్ అడ్డగింత

కోనరావుపేట: మల్కపేట నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను కోనరావుపేటకు తరలించారు. మండలంలోని మల్కపేట శివారు ఎంఆర్‌కేఆర్ ప్రాజెక్ట్ వద్ద ఉన్న ఇసుకను టిప్పర్‌లో తరలిస్తున్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అడ్డుకుని పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు చేరుకుని టిప్పర్‌ను కోనరావుపేటకు తరలించి తహసీల్దార్ కార్యాలయంలో అప్పగించారు.

• 800 బస్తాలు పంపిణీ

కోనరావుపేట/రుద్రంగి/ఇల్లంతకుంట: కోనరావుపేట మండలకేంద్రంలోని గ్రోమోర్ కేంద్రంలో బుధవారం ఒక్కో రైతుకు 2 బస్తాల చొప్పున మొత్తం 800 బస్తాలు పంపిణీ చేశారు. కొంత మంది బస్తాలు దొరక్క నిరాశతో వెనుదిరిగారు.రుద్రంగి మండలంలోని మానాల సొసైటీకి బుధవారం యూరియా వచ్చిందనే సమాచారం అందుకున్న రైతులు కేంద్రం వద్ద బారులుతీరారు. ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్‌లో బుధవారం ఉదయం రైతులు యూరియా కోసం క్యూకట్టారు. పోలీసు పహారా మధ్య యూరియా పంపిణీ చేశారు.